BRICS
INDIA 2016
Building Responsive, Inclusive and Collective Solutions

# 3rd BRICS Urbanisation Forum

Visakhapatnam, INDIA
14 - 16 Sep 2016

## కలిసి కట్టుగా.. కొత్తగా...



'బ్రిక్స్ సదస్సులో పాల్గొన్న ఐదు దేశాలూ ఒకేలాంటివి. దీంతో ప్రతి దేశంలో సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారనే విషయాలను పరస్పరం చర్చించుకోవడం ద్వారా కొత్త విధానాలు తెలుస్తాయి. అన్ని దేశాలు నగరీకరణపై ప్రధానంగా దృష్టి సారించాయి. అయితే టెక్నాలజీ కన్నా మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవసరమైన చోట సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలి. చైనాలో వ్యర్థాలతో విద్యుత్ ఉత్పత్తి చేసే విధానంపై చర్చించాం. మన దేశంలో ఇలాంటి విధానాలు ప్రాథమిక దశలోనే ఉన్నాయి. బ్రెజిల్‌లోని రోయో డిజెనరో నగరాన్ని టెక్నాలజీ, ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి చేసుకున్నారు. మన దగ్గర ఇదే విధంగా మనం కలిసికట్టుగా అభివృద్ధి చేసుకోవాలి. **–కరుణా గోపాల్, ఇండియా**

## సింహాచలం దర్శించుకుంటాం



బ్రిక్స్ సదస్సులో తెలుసుకున్న అంశాలపై మా దేశ అధికారులతో చర్చించి వంద శాతం నగరీకరణ దిశగా కృషి చేస్తాం. సాంస్కృతిక కార్యక్రమాలు చాలా బాగున్నాయి. వుడా సెంట్రల్ పార్క్ చాలా బాగుంది. సింహాచలం సందర్శించి మా దేశానికి తిరిగి వెళతాం.

**–రుత్ జుబెర్గ్, బ్రెజిల్**

## భవిష్యత్‌తో ముడిపడి ఉండాలి



పట్టణీకరణ అనేది భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని జరగాలి. నగరం, చుట్టు పక్కల ప్రాంతాలనూ అభివృద్ధి చేయాలి. ఈ సదస్సు వల్ల మన దేశ పట్టణీకరణకు మరిన్ని మార్గాలు తెలిశాయి. దేశ ఖ్యాతి ప్రపంచ దేశాలకు మరోసారి పాకింది. అంతర్జాతీయ సదస్సులు విశాఖ జరగడం గర్వ కారణం. **–ముక్కా ఓబుల్ రెడ్డి, ఇండియా**

సాక్షి Sat, 17 September 2016
epaper.sakshi.com//c/13274790

# వృద్ధి చక్రాలు పట్టణాలే

- ప్రణాళికాబద్ధమైన విస్తరణే కీలకం • అర్థంలేని విస్తరణ వల్లే అసమానతలు • పునర్వినియోగ విధానం పదునెక్కాలి
- జీరో వేస్ట్..బలమైన విధానం కావాలి • బ్రిక్స్ దేశాల సదస్సు పిలుపు • ముగిసిన మూడు రోజుల భేటీ

ఆంధ్రభూమి బ్యూరో

విశాఖపట్నం, సెప్టెంబర్ 16:ఆర్థిక వృద్ధికి పట్టణ పునరుత్థాన ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ మూడు రోజుల బ్రిక్స్ దేశాల సదస్సు శుక్రవారంనాడిక్కడ ముగిసింది. ఆర్థిక అభివృద్ధి, ప్రజలకు సమస్యల్లేని జీవన సౌకర్యమే లక్ష్యంగా పట్టణ ప్రాంతాల ప్రణాళికల రూపకల్పన జరగాలని బ్రిక్స్ దేశాలు పిలుపునిచ్చాయి. పట్టణ వ్యవహారాల్లో ప్రజలు మరింత క్రియాశీలకంగా పాల్గొనే విధంగా ప్రణాళికల రూపకల్పన, నిర్వహణ ప్రక్రియలను విస్తృతం చేయాలని బ్రిక్స్ దేశాల నిపుణులు

- మిగతా 7వ పేజీలో



బ్రిక్స్ సదస్సు ముగిసిన సందర్భంగా దేశ, విదేశీ ప్రతినిధుల గ్రూప్ ఫొటో







బ్రిక్స్ సదస్సులో మాట్లాడుతున్న కరణ్ గోపాల్. వేదికపై బ్రిక్స్ దేశాల ప్రతినిధులు